:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (19.08.2020)

రచన : శ్రీ త్యాగరాజు　　రాగం : ఆనందభైరవి　　తాళం : ఆది

01. పల్లవి :
రామ రామ నీవారము గామా రామ సీత !
రామ రామ సాధు జన ప్రేమ రారా !! !! రామ రామ !!

02. చరణం :
మెరుగు చేలము కట్టుక మెల్ల రారా రామ !
కరగు బంగారు సొమ్ములు కదల రారా !! !! రామ రామ !!

03. చరణం :
వరమైనట్టి భక్తాభీష్ట వరద రారా రామ !
మరుగు జేసుకొనునట్టి మహిమ రారా !! !! రామ రామ !!

04. చరణం :
మెండైన కోదండ కాంతి మెరయ రారా కనుల !
పండువగయుండు ఉద్దండ రారా !! !! రామ రామ !!

05. చరణం :
చిరునవ్వు గల మోము జూప రారా రామ !
కరుణతో నన్నెల్లప్పుడు కావ రారా !! !! రామ రామ !!

06. చరణం :
కందర్ప సుందరానంద కంద రారా నీకు !
వందనము జేసెద గోవింద రారా !! !! రామ రామ !!

07. చరణం :
ఆద్యంత రహిత వేద వేద్య రారా భవ !
వేద్య నే నీవాడనైతి వేగ రారా !! !! రామ రామ !!

08. చరణం :
సుప్రసన్న సత్య రూప సుగుణ రారా రామ !
అప్రమేయ త్యాగరాజునేల రారా !! !! రామ రామ !!

- - -

Scanned with CamScanner